# ‘రచన’ రజతోత్సవ సంవత్సర సందర్భంగా రచనాభిమానులకు చిరు (ఖరీదైన) కానుక!

గత ఏడాది కాబోలు ఒక రచనాభిమాని వచ్చి మా ఆఫీసులో చెల్లాచెదురుగా పడి ఉన్న పాత ‘రచన’ సంచికలు చూసి నొచ్చుకుని, ‘ఎందుకండీ ఇలా పడేశారు?’ అనడిగేరు.

‘సెట్‌లు చేయడానికి వీలుకానివివి. పారేయలేక ఇలా ఉంచేను’ అని చెప్పడం జరిగింది.

ఆయన వాటిలోంచి ఓ డజను సంచికలు ఎంచి తీసుకుని రు. 2,000/- ఇచ్చేరు.

‘వాటి ఖరీదు అంత కాదండీ’ అంటే, ‘పాత బంగారం ఖరీదు ఎక్కువే కదండీ!’ అని రిటార్ట్ ఇచ్చేరు.

‘అయితే మీరిచ్చిన సొమ్మును ప్రస్తుతం తలపెట్టిన ‘బాపు బొమ్మలతో ఆంధ్రపత్రిక కథలు’ అనే భారీ సంకలనానికి వినియోగిస్తాను’ అని అనడంతో, ఆయన, ‘భేషుగ్గా ఉంది మీ ఆలోచన. నాలాంటి అభిమానులు చాలామంది ఉంటారు. వారికీ ఈ ఆలోచన చేరవేయండి. ఎందరు ముందుకొచ్చినా వేణ్ణీళ్లకు చన్నీళ్లు కదా!’ అన్నారు.

‘స్వచ్ఛ భారత్’, ‘స్వచ్ఛ హైదరాబాద్’ సాకారం కావాలంటే ముందు మన ఇంటిలో కొంతలో కొంతైనా స్వచ్ఛత తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మా కార్యాలయాన్నీ, ఇంటినీ సాధ్యపడిన మేరకు సర్దుకునే ప్రయత్నం చేస్తూండగా, 1992 నుంచీ పోగుపడి ఉన్న పాత ‘రచన’ సంచికలను నెల వారీగా వేరుచేసి ఉంచడం సాధ్యపడింది. అప్పుడు పైన ఉదహరించిన రచనాభిమాని చేసిన హితోపదేశం గుర్తుకు వచ్చింది. దాని ఫలితమే ఈ ప్రకటన!

- ✪ 10 సాదా సంచికలూ + 2 ప్రత్యేక సంచికలూ రు. 1000/- కి అందజేయగలం.
- ✪ ఈ అవకాశం దీపావళి, 2016 వరకు మాత్రమే!
- ✪ ఈ పన్నెండు సంచికలూ వరుస క్రమంలో ఉండవు. కిచిడీ సంచికల సెట్‌లన్నమాట!
- ✪ ‘రచన’ చందాదారులు, ఉజ్జాయింపుగా, ఏ సంవత్సరం నుంచి ‘రచన’ తెప్పించుకుంటున్నారో తెలియజేస్తే ఆ తర్వాతి పాత సంచికలు పంపకుండా ఉండడానికి వీలవుతుంది.
- ✪ ఒకరు ఒకసారి ఒక సెట్ తెప్పించుకున్న తర్వాత మరో సెట్ కావాలనుకున్నప్పుడు, వారు ఇంతకు ముందు అందుకున్న 12 సంచికల వివరాలు తప్పనిసరిగా తెలియజేయాలి. లేదంటే అందుకున్న సంచికలే మళ్లీ అందుకునే ప్రమాదముంది.
- ✪ ఒకేసారి నాలుగైదు సెట్‌లు అందుకోదలచిన వారు అందుకు సరిపడినన్ని ‘వేలు’ పంపాల్సి ఉంటుంది.
- ✪ అభ్యర్థన అందిన వారంలోగా 10 + 2 సంచికలు రిజిష్టర్డు పోస్టులో పంపబడతాయి.
- ✪ ఈ సందర్భంగా మరిన్ని వివరాలు కావాలనుకున్న వారు ఫోన్(040- 2707 1500)లో సంప్రదించగలరు.

పోస్టల్ ఖర్చులు మావే! వి.పి.పి. పద్ధతి లేదు.

Multi-City Cheque/DD to be drawn in favour of "**RACHANA**"
payable at "Hyderabad" and sent to :
1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

సంపుటి : 15
సంచిక : 10
జనవరి : 2016

# రచన
ఇంటింటిపత్రిక

284

పేజీలు : 100
వెల :
₹ 30/-

ముఖచిత్రం :: కథాచిత్రం : భావి పౌరులు :: చిత్రకారుడు : బాపు (ఆంధ్ర - వారపత్రిక : 7-1-1959)

చిరునామా : 1-9-286/2/P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

**సంపాదకీయం..... 5**

**ప్రత్యేక రచన**
**చాట్ల శ్రీరాములు : మరో మెహెంజదారో 93**

## 'బాపు స్మరణీయం'
పేజీలు : 94 – 99

## సీరియల్ రచనలు
హలో... లక్షణా!
– వసుంధర 11
అనూహ్య పెళ్ళి
– సలీం 48

## శీర్షికలు
కిరణ్‌ప్రభ కవిత –
కరుణాకర్ రేఖాచిత్రం 7
పజిలింగ్ పజిల్ – 284
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం
– వసుంధర 61

## కథలు
కథాపీఠం కథ ...
రామసీత – రాజ్‌కుమార్ నీలం 27
ఆ బిడ్డ నాకు కావాలి! – కె.జి. వేణు 32
కప్పదాట్లు
– కర్లపాలెం హనుమంతరావు 41
కథాపీఠం కథ ...
సాక్షి – శిరంశెట్టి కాంతారావు 69
భార్యా అనుకూలవతీ శత్రువు
– 'కుంతి' 78
ఇదో జీవితం – చావా శివకోటి 82
తెలివి యొకింత...
– తాడికొండ కె. శివకుమార శర్మ 92
ఆనాటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక కథ • అంతట బాపు బొమ్మతో...
భావి పౌరులు – భమిడిపాటి జగన్నాథరావు 96

**వచ్చే సంచికలో కథకులు ..........**

**యల్లాప్రగడ : ఎన్. అనూరాధ : కాకాని చక్రపాణి : దావులూరి జయలక్ష్మి తదితరులు**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**'రచన' కార్యాలయం**

**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***



1959లో 'ఆంధ్ర-వారపత్రిక'లో ప్రచురింపబడిన భమిడిపాటి జగన్నాథ రావుగారి 'భావి పౌరులు' కథకు వేసిన కథాచిత్రంలో, మొదటిసారిగా, వయసు కొచ్చిన నిలువెత్తు అమ్మాయి బొమ్మ వేశారు బాపుగారు.

ఆ తర్వాత 1961లో తటవర్తిగారి 'బాపూ బొమ్మ'కు వేసిన కథాచిత్రంలో మళ్లీ నిలువెత్తు అమ్మాయి బొమ్మ... ఆ బొమ్మతోనే అందమైన అమ్మాయిలకి 'బొమ్మ' (బాపు బొమ్మ) అన్న పేరు స్థిరపడిపోయి ఈనాటికీ వాడుకలో ఉంది.

ఆ అమ్మడి బొమ్మే 'రచన' (ఏప్రిల్-మే, 2015) ముఖచిత్రం!

'భావి పౌరులు' కథ ప్రచురింపబడిన రెండు దశాబ్దాల తర్వాత జరిగిన ఓ సంఘటన గురించి ఆ కథా రచయిత చెప్పింది :

*విజయవాడ పుస్తక ప్రదర్శనలో బాపుగారిని కలవంగానే ఆయన కొంచెం దూరంలో అభిమానులతో మాట్లాడుతున్న ముళ్లపూడిగారి వేపు తిరిగి, "రమణా... రమణా... ఇదిగో 'భావి పౌరులు' రచయిత భమిడిపాటి జగన్నాథరావుగారు'" అవటాని పిలిచేరు. అన్నేళ్ల తర్వాత కూడా ఆ కథని బాపుగారు గుర్తుంచుకున్నందుకు చాలా ఆనందం కలిగింది.*

బాపుగారు ప్రతీ బొమ్మా గొప్ప నిబద్ధతతో వేస్తారన్నది అందరికీ తెలిసిందే! అయినా కొందరు కథకుల కథలకు మరింత ఇష్టంతో వేసేవారుట.

1950-60లలోని కథకుల్లో మల్లాదివారు, రాచకొండ, పూసపాటి కృష్ణంరాజు, సి. రామచంద్రరావు, భమిడిపాటి జగన్నాథరావు, అరవింద గారలు కూడా ఆ జాబితాలో ఉన్నారుట.

ఆ మధ్య '*ఆనాటి ఆంధ్రపత్రిక ఆహ్లాదకర కథలు*' సంకలనం తయారీ సందర్భంలోనూ బాపుగారు 'ఫలాని ఫలాని కథలు వేస్తున్నారా?' అనడిగేరు.

తన మనసుకు నచ్చిన మంచి కథలు ఎన్నేళ్లయినా బాపుగారికి గుర్తుంటాయన్న దానికి ఇదే నిదర్శనం!

ఆ సంకలనం త్వరలో వెలుగులోకి తేగలనన్న ఆశాభావంతో.....

**284**

ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...
# "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే  కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచనను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

**- Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

**284 (జనవరి, 2016) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!**

**విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.**

**ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...**

– సంపాదకుడు

# కిరణ్ ప్రభ చిటారు కొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి)

త్రిలోక్
రేఖా-చిత్రం

## ఆనవాళ్ళు...జ్ఞాపకాలు



ప్రయాణం చేస్తుంటాం....
కాలి నడకనో, రిక్షాలోనో, బస్సులోనో...
రైల్లోనో, విమానంలోనో.....
'బావున్నారా?' అన్న ఓ స్నేహం,
'మీదేవూరు?' అని కుశలమడిగిన ఓ పరిచయం,
'ఎంత అద్భుతం' అనిపించిన ఓ దృశ్యం,
మనతో నడిచొస్తుంది....!
పుస్తకం చదువుతుంటాం...
పద్యమో, గేయమో, కవితో....
కథో, నవలో, వ్యాసమో...
అంతరాల్ని నిలదీసే ఓ వాక్యం,
ఆలోచనల్లోకి విసిరేసే ఓ భావం,
కొత్త లోకాన్ని చూపించే కల్పనా చాతుర్యం,
మదిలో కొలువుండిపోతుంది...!
సంగీతం వింటుంటాం...
లలిత గీతమో, సినీ సంగీతమో...
కీర్తనో, శాస్త్రీయ గానమో...
పూదోటని ప్రసవించే ఓ పల్లవి,
పరిసరాల్ని మరపించే ఓ చరణం,
కాలాన్ని కట్టిపడేసే ఓ రాగం,
మనల్ని వెంటాడుతుంటుంది...!!
ప్రయాణాలూ, పుస్తకాలూ, పాటలూ...
పరిచయాలూ, స్నేహాలూ, సందర్భాలూ...
ఆనవాళ్ళూ, జ్ఞాపకాలూ, తీపి గురుతులూ....
ఇవన్నీ....
కాలం – బ్రతుకు పుస్తకంలో చేసే సంతకాలు...!!

(నవంబర్, 2003)

## వసుంధర

# హలో... లక్ష్మణా!



## సీరియల్ నవల ప్రారంభం

### అలా మొదలైంది

'అర్ధరాత్రి ఆడది ఒంటరిగా పురవీధుల్లో తిరగగలిగిన నాడు దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు' అన్నాడు మహాత్ముడు.

అతడు, ఆమె – మొదటాట సినిమా చూసి రోడ్డుమీద కొచ్చారు.

ఇంకా తొమ్మిదైనా కాలేదు కాబట్టి అది అర్ధరాత్రి కాదు. పక్కన అబ్బాయున్నాడు కాబట్టి ఆమె ఒంటరి కాదు.

టాక్సీ ఒకటి వాళ్ల పక్కన ఆగింది. ఇద్దరూ టాక్సీ ఎక్క బోతే, "ముందు సీటుకి బుకింగుంది. ఇక ఒక్కరికే చోటుంది" అన్నాడు డ్రైవర్.

లోపల టాక్సీలో ఇద్దరాడవాళ్లున్నారు.

"ఈ టైంలో ఇక్కడ టాక్సీలు దొరకవు. మగాళ్లు ఎలాగైనా వెడతారు సార్. అందుకని ఆడవాళ్లకే ప్రిఫరెన్స్. ఇది షేర్ టాక్సీ" అన్నాడు డ్రైవర్.

అతడు డ్రైవరుకి థాంక్స్ చెప్పి ఆగిపోయాడు.

ఆమె అతడికి బై చెప్పి, డ్రైవరుకి ఎక్కడికెళ్లాలో చెప్పి టాక్సీ ఎక్కింది.

కొంచెం దూరం వెళ్లగానే టాక్సీ ఇరుకు సందుల్లోకి మళ్లింది. ఆమెకి అనుమానమొచ్చి, "ఎటు వెడుతున్నాం మనం?" అంది.

"ఇంకో ప్యాసెంజర్ని పిక్ చేసుకోడానికి" అన్నాడు డ్రైవర్.

"ఆ డబ్బు నేనిస్తాను. నేరుగా మా ఇంటికి పోనీ" అందామె.

"నీకు డబ్బెక్కువైతే అలాగే ఇవ్వు. నేను మాత్రం నాలుగో మనిషిని ఎక్కించుకోవాలి" అన్నాడు డ్రైవర్.

మాట కాస్త కటువుగా అనిపించి, పక్కనున్న వాళ్లతో, "మీరుకూడా చెప్పండమ్మా – ఇంకో మనిషి కోసం రాత్రి పూట ఇలా ఎన్ని సందులు తిరుగుతాం?" అందామె.

"తిరిగితే తిరగనీ, మాకేం ఇబ్బంది లేదు" అని బదు లొచ్చింది.

ఆ గొంతు విని ఆమె ఉలిక్కిపడింది. అచ్చం మగాడి

గొంతులా ఉంది.

కాస్త పరీక్షగా చూస్తే ఆ వ్యక్తి మగాడేనని స్పష్టమైంది.

"నువ్వు మగాడివా? ఈ ఆడవేషమేమిటి?" అందామె కంగారుగా.

"నేనూ మగాణ్ణే. ఆడపిల్లకోసం ఆడ వేషం వేశాం" అని మరో గొంతు కూడా వినిపించింది.

"టాక్సీ ఆపు" అందామె.

"నాలుగోవాడు ఎక్కేక నువ్వెక్కడంటే అక్కడ ఆపుతాం" అన్నాడు డ్రైవర్.

ఆమెకి కంగారు పుట్టింది. హ్యాండ్‌బ్యాగ్‌లోంచి ఫోను తియ్యబోయింది. పక్కన్నువాడా బ్యాగ్ లాక్కుని తన పక్కవాడి కిచ్చాడు. ఇక లాభం లేదని టాక్సీ నడుస్తుండగానే డోర్ తియ్యబోయింది. డోర్ లాక్‌లో ఉంది.

"హెల్ప్" అరిచిందామె.

అంతలో ఓ పోలీసు జీపు ఎదురైంది వాళ్లకి.

ఆమె మళ్లీ అరవబోయేంతలో పక్కనున్నవాడు ఆమె నోరు మూశాడు.

జీపు టాక్సీని దాటుకుని ముందుకు వెళ్లిపోయింది.

పక్కనున్నవాడు ఆమె నోటిమీద చెయ్యి తీశాడు.

"ఈ దేశంలో చట్టం తన పని తాను చేసుకు పోతూం టుంది. పోలీసు జీపులు చట్టంలో ఓ భాగం" అన్నాడు డ్రైవర్.

"ప్లీజ్, నన్ను వదలండి" అందామె.

"వల వేసి పట్టడమే. వదలడముండదు మాకు" అన్నాడు డ్రైవర్.

"మీకేం కావాలి?" అందామె.

"మొత్తం నలుగురం. మా నలుగురికీ నువ్వు కావాలి" అన్నాడు డ్రైవర్.

తను ఘోర ప్రమాదంలో ఇరుక్కున్నానని ఆమెకి అర్థమైంది. ఏంచెయ్యాలా అనుకునేటంతలో హ్యాండ్ బ్యాగులో ఫోను మ్రోగింది.

అటు పక్కనున్నవాడు ఫోన్ తీసి, "దీని బాయ్‌ఫ్రెండ్ కాబోలన్నా, ఏంచెయ్యను?" అన్నాడు.

"కాసేపట్లో చచ్చేదానికి ఫోనెందుకు, దాన్ని ముక్కలు చెయ్యి" అన్నాడు డ్రైవర్. కానీ అతడు ఫోన్‌నేం చెయ్యలేదు. మోడల్ బాగుంది – అనుకుంటూ తటపటాయిస్తున్నాడు.

ఆమె వణికిపోయింది.

"నన్ను చంపేస్తారా? ఎందుకు?" అంది.

"చంపుతాననలేదు. చస్తావన్నాను. మేం నలుగురం. నువ్వొక్కదానివి. మాకు ఆడదంటే మనిషి కాదు. యంత్రం. కామయంత్రం. చావవా మరి!" అన్నాడు డ్రైవర్.

తనకి ఎంత ఘోరమైన చావు రాసిపెట్టుందో ఆమెకి అర్థమైంది.

జరగబోయేది తల్చుకుని వళ్లంతా వణికిపోతోంది.



ఉన్నట్లుండి టాక్సీ ఆగింది.

రోడ్డుకి పక్కగా ఓ మనిషి నించున్నాడు.

వాడు నాలుగో మనిషయుంటాడని ఆమెకి అర్థమైంది. అదే సమయమని టాక్సీలోంచి బయటపడాలనుకుంది. ముందే అనుమానించినట్లున్నాడు – పక్కవాడు ఆమెని గట్టిగా ఒడిసి పట్టుకున్నాడు.

డ్రైవర్ అటుపక్క తలుపు తెరిచాడు.

ఆ మనిషి లోపలకు తొంగి చూసి, "వెనకాల ఎవరు?"

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



# శ్రీ చాట్ల శ్రీరాములు - మరో మొహెంజొదారో

'ఈ నాటకాన్ని నాచేత రాయించింది మా నరసు. ఇటీవల నవలగా ప్రచురింపబడిన నవల 'నైమిశారణ్యం' మా నరసు (జె.ఎల్. నరసింహారావు)కి పంపించాను. అది అతనికి నచ్చలేదు. 'ఇంత చెత్త రాస్తావా?' అని తిట్టాడు. నాకు కోపం రాలేదు. కసి వచ్చింది. అంతకు ముందు మూడేళ్లుగా ఛాయామాత్రపు వూహగా మనసుని దొలిచేస్తున్న 'మొహెంజదారో'ని కాగితం మీద పెట్టాలనుకున్నాను. నాలుగు దినాల్లో నాటకం తయారైపోయింది. మా సి. శ్రీరాములు ముందుగా దాన్ని చదివి 'అత్యద్భుతం' అన్నాడు. ఆ ప్రతిని తీసుకువచ్చి మళ్లీ చదివి నాకే వినిపించాడు. నాలుగు గంటల నాటకాన్ని మూడు గంటలకు కుదించి ఈ రూపానికి తీసుకువచ్చిన ఘనత శ్రీరాములుదే!'

– ఎన్.ఆర్. నంది



శ్రీ చాట్ల శ్రీరాములు
(5-12-1931 : 18-12-2015)

1963లో ప్రథమ ప్రదర్శన కోసం (విద్యానగర్ కల్చరల్ ఎసోసియేషన్) రిహార్సల్స్ విద్యానగర్ హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటి వారి కార్యాలయం(ఇప్పుడు విద్యానగర్ పోస్టాఫీసు ఉంది)లో చేసేవారు. దాన్నానుకొని ఉన్న ఇంట్లో మేము అద్దెకుండే వాళ్లం. ఆ నాటకం రిహార్సల్స్‌నాటికి డిగ్రీ మొదటి సంవత్సరం చదువు తుండేవాడిని. దాదాపు ప్రతిరోజూ రాత్రుళ్లు వెళ్లి ఆ నాటకం రిహార్సల్స్ చూస్తుండేవాడిని.

అక్కడే మొదటిసారిగా చాట్ల శ్రీరాములు, జె.ఎల్. నరసింహారావు (ఆ మీదట ఎప్పుడో ఆయన మా బంధువని కూడా తెలిసింది), గరిమెళ్ల రామమూర్తి, దుగ్గిరాల సోమేశ్వరరావు మొదలైన నటులను చూడ్డం జరిగింది.

భవిష్యత్తులో తెలుగు నాటక రంగాన్ని గొప్ప మలుపు తిప్పిన ఆ నాటకం రిహార్సల్స్‌ని కొన్ని పదులసార్లు చూసి ఉన్నాననే విషయం గుర్తొచ్చినప్పుడల్లా నాకు చాలా గొప్పగా అనిపిస్తుం టుంది. పెద్దదిగిన తర్వాత వారందరితో పరిచయం కలగడమూ గొప్ప విశేషమే!

చాట్ల శ్రీరాములు, గరిమెళ్ల రామమూర్తి గారలు 'రచన' చందాదారులు అన్నది వేరే విషయం!

విశాఖలో ఉద్యోగిస్తున్నప్పుడు నటుడు కె. వెంకటేశ్వరరావు సహోద్యోగి. అతని నాటక సమాజం 'జయకళానికేతన్' తృతీయ వార్షికోత్సవం సందర్భంగా రావుజీ ఆధ్వర్యంలో 'మరో మొహెంజదారో' నాటక ప్రదర్శన అనుకున్నాడు. 'ఆ నాటకానికిది రజతోత్సవ సంవత్సరం' అని గుర్తుచేసి, 'నందిగారినీ, చాట్ల గారినీ పిలిస్తే బావుంటుం'దని సూచించడం... అందుకు వారం దరూ తలవూపడం జరిగింది. నందిగారితో బాగా పరిచయ ముండడమే కాకుండా, హైదరాబాదులో మా పక్కింటి పక్కింట్లో ఆయన ఉండేవారు కాబట్టి ఆయన్ని తీసుకొచ్చే పని నాద యింది. ఏవో కారణాలవల్ల చాట్లగారు రాలేకపోయారు.

నందిగారు 'రచన'లో ప్రారంభ సంచిక నుంచీ 'నందీ ప్రస్తావన' పేరిట ఓ శీర్షికను నడిపారన్న మరో సంగతి!

ఆ సమాజంవారి వార్షికోత్సవ సంచికను 'మరో మొహెంజదారో రజతోత్సవ సంచిక'గా రూపొందించడం జరిగింది.

ఆ నాటకానికి సంబంధించిన విశేషాలను ఎక్కడెక్కడినుంచో సేకరించి గుదిగుచ్చాను. దాన్ని చూసి నందిగారు, 'నేను స్వయంగా చేసుకున్నా ఇలా వచ్చేది కాదు' అనడం గొప్పేకదా!

నా బాల్యమిత్రుడు శ్రీమా అనబడే డా॥ డి.ఎస్.ఎన్. మూర్తి ఆ సందర్భంగా ఓ ప్రత్యేక వ్యాసం రాస్తూ ఇలా అంటాడు :

*... అబ్బ! అప్పుడే పాతికేళ్లయింది. 1964లో అనంతపూర్‌లో జరిగిన ఆంధ్ర నాటక కళా పరిషత్‌లో మొదటిసారి చూశా 'మరో మొహెంజదారో' నాటకాన్ని. కొన్ని వేల సంవత్సరాల క్రిందటి మానవ నాగరికత ఎలా ఉండేదో మొహెంజదారో మనకి తెలియజేస్తే, కొన్ని దశాబ్దాల ముందుకు తెలుగు నాటకం ఎలా నడవాలో చూపించింది 'మరో మొహెంజదారో'. ఆ నాటక రచయిత శ్రీ ఎన్.ఆర్. నందికి, దర్శకుడు శ్రీ చాట్ల శ్రీరాములికి తెలుగు నాటక రంగం కృతజ్ఞతలు చెప్పుకోవాలి. నేను తప్పకుండా చెప్పుకుంటాను... ఎందుకంటే ఆ ప్రదర్శన నన్ను దర్శకుడిగా పెంచింది. ప్రదర్శన చూడగానే నాకు శ్రీ చాట్ల మీద ఈర్ష్య, అసూయ... అన్నీ కలిగాయి, నాటకాన్ని కొత్తరకంగా వేసే ఆలోచన నా కంటే ముందు ఆయనికి వచ్చినందుకు. 'వయసులో నాకన్నా పెద్దవాడుగదా' అని సరిపెట్టుకున్నాను. కాని ఆ తర్వాత ఎంతమంది ఎన్నిరకాలుగా... ఎంత కొత్త ఆలోచనలతో నాటకం ప్రదర్శించినా ఆధునిక సమకాలీన తెలుగు నాటకరంగంలో 'మరో మొహెంజదారో' స్థానాన్ని కదిలించలేక పోయారు. తెలుగు నాటకాన్ని సరైన సమయంలో ఒక మలుపు తిప్పింది ఆ నాటకం.*

ఆ విధంగా చాట్లగారికి ఎందరో ఏకలవ్య శిష్యులు!

అలాంటి 'మరో మొహెంజదారో' నాటకానికి జీవమిచ్చింది నందిగారైతే, జవసత్వాలిచ్చి తెలుగు నాటక రంగానికి అందించిన ఘనాపాఠి చాట్ల శ్రీరాములుగారు.

ఆ తర్వాతి కాలంలో చాట్లగారు సాధించిన విజయాలన్నీ ఓ చరిత్ర!

– శాయి

## చందాదారులు కండి!

## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7

స్వదేశీ చందా వివరాలు :

24 సంచికలకు :: రు. 700 మాత్రమే!
(రు. 20 ఆదా!)

36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!
(రు. 30 ఆదా!)

48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!
(రు. 40 ఆదా!)

60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!
(రు. 50 ఆదా!)

100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!
(రు. 200 ఆదా!)

జీవిత చందా : రు. 7000 మాత్రమే!

విదేశీ చందా వివరాలు :

సర్ఫేస్ మెయిల్ ద్వారా

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 400

ఎయిర్ మెయిల్ ద్వారా

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో మాత్రమే చెల్లించాలి.
వివరాలకు ఫోన్ (040-2707 1500) ద్వారా సంప్రదించండి.

## చందా కూపను

(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :..........................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :

.....................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount ₹ .................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ₹ **50/-** (for amounts upto ₹ 1000/-) and ₹ **.65/-** (for amounts above ₹ 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

284

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : ..............................................................

వచ్చే సంచిక నుంచీ...




తను ఇష్టపడి అభిమానించే
కొందరు ప్రముఖుల గురించి

**కవన శర్మ**

వ్యాసపరంపర

## కొద్ది నెలలలో ప్రారంభం!

## సరికొత్త

## సీరియల్ నవల

రచన

## బీనాదేవి

# మరో మొహెంజదారో - 'రేఖా' జీవం!

'ఎవరన్నారవి కన్నులని...' అన్నాడొక సుప్రసిద్ధ సినీ కవి.

దానికి –

'ఎవరన్నారవి గీతలని – జీవమున్న రేఖలవి...' అంటూ మా వాడొకడు పేరడీ లాగించేడు.

కాదని ఎవరనగలరు?

'మరో మొహెంజొదారో' పుస్తక ముఖపత్ర చిత్రాన్ని చూసి, "మూడు గంటల నాటకంలోని సారాంశాన్నంతటినీ నాలుగ్గీతల్లో లాగిపారేశాడ్రా గురుడు" అన్న నాల్కలు ఎన్నో!

నిజమేమరి! ఒక రచనలోని మూల జీవకణాల్ని నాలుగు గీతల్లోకి మార్చి చూపించడం ఒక 'బాపు'గారికే చెల్లింది!

పూర్వం బాపుగారి బొమ్మల్ని చూసి కథలు, నవలలు చదివి ఆయన్ని తిట్టుకున్న రోజులూ ఉండేవి. అవునుమరి! బొమ్మల్లో బాపు చెప్పిన భావం ఆయా రచనల్లో రచయితలు చెప్పలేకపోవడమే అందుక్కారణం. ఇది అతిశయోక్తి కాదు!

చాలా ఏళ్ళ క్రితం ఒకానొక రచయిత తన రచనకు బాపు వేసిన బొమ్మ చూసి, "అమ్మమ్మ! నేననుకున్న భావం నేను రాసిందాంట్లో సరిగా రాకపోయినా బొమ్మలో వచ్చేసిందిస్మీ!" అని ముక్కు మీద వేలుంచుకుని చాలా రోజులు తిరిగాడట.

మరోసారి దాశరథిగారి 'గాలిబ్ గీతా'లకి వేసిన బాపు బొమ్మలు చూసి పారశీక కవులు ఆయా గీతాల నాలపించారంటే అంతకుమించిన 'కితాబు' మరేముంది!

'వెలుగు వెన్నెల గోదావరి' సీరియల్‌కి వేసిన మొదటి బొమ్మను ఆ నవలా రచయిత పోరంకి దక్షిణామూర్తిగారు ఫొటో కట్టించి ఈనాటికీ దాచుకున్నారంటే నమ్మకపోవడానికి కారణం కనబడదు.

'బొమ్మల రామాయణం' బొమ్మలు ఎందరిళ్ళల్లో గోడల్ని అలంకరించి లేవు?

'జీవితం కాలంలో ఒక్కసారన్నా బాపు తన రచనకు గీతాభాష్యంచెప్తే... అదే మహద్భాగ్యం!' అని అనుకోని రచయిత అరుదు.

అలనాటి 'బాల'లో శ్రీశ్రీగారి 'కప్పకు వైద్యం' కవితకు బొమ్మలు వేసిన నాటినుంచీ తనదైన ప్రత్యేకతను నిలబెట్టుకున్న చిత్రకారుడు బాపు.

1950–60 కాలంలో బాపుగారి 'రాత' వంకర టింకరగా ఉండడం చూసి ముత్యాలకోవలాంటి తెలుగు అక్షరాలను నానా కంగాళీగా రాసేస్తున్నాడనీ, కోతిరాతనీ వాపోయిన పెద్దలు చాలామంది ఉండేవారు(ట).

దీనికి మావాడొకడు సమాధానంగా – 'మరి రామ భక్తునికి రామభక్తుడి చేష్టలు రాక ఛస్తాయా!' అని సమాధానం చెపుతూ ఉండేవాడు.

ముప్ఫయ్ ఏళ్ళ కాలగమనంలో బాపుగారి 'రాత' ఒరవడి ఎలా తెలుగు పత్రికా, ప్రచురణ, వాణిజ్య, ప్రచార రంగాలను ప్రభావితం చేసిందో అందరూ ఎరిగిన సత్యమే!

దీనిపై వ్యాఖ్యానిస్తూ మరో మిత్రుడు, 'బాపుగారు ఏ పని చేసినా పాతికేళ్ళు ఎడ్వాన్సుగా చేసేస్తుంటారు. మన తెలుగువాళ్ళకు అంది చావదురా!' అంటూంటాడు.

కాదామరి!

'బంగారు పిచిక' సినిమా అలా పాతికేళ్ళు ముందుగా తీసిందే! తెలుగు వాళ్ళు సరిగా కన్నెత్తి చూడని 'సీతా కళ్యాణం' పరదేశీయులు నెత్తిన పెట్టుకుని పూజించారు కదా! అందుకే 'మన వాళ్ళుత్తి వెధవాయిలోయ్!' అన్న గిరీశం డైలాగు గుర్తొస్తుంటుంది.

గిరీశం అనగానే ఇంకోటి గుర్తొస్తుంది.

గురజాడ అప్పారావుగారి 'గిరీశం' ఎలా ఉండేవాడో తెలీదుగానీ, ఆ పాత్రకు రేఖా జీవం పోసిన బాపుగారి గిరీశం ఆహార్యమే అందరికీ ఆమోదయోగ్యమయింది.

'హలో! ఓ ఫై వుందా?' అనే అప్పారావు, బుడుగు, సీగాన పెసూనాంబ, గోపాలం బాబాయి, పక్కింటి రెండు జళ్ళ సీత, బంగారం – సింగారం మొదలైన పాత్రలన్నీ 'బాపురమణ'ల 'నాన్ లివింగ్ లివింగ్ కారెక్టర్స్'గా తెలుగు సాహిత్యంలో నిలిచిపోతాయనడంలో సందేహం లేదు.

అన్నట్లు 'బాపురమణ' అనగానే అందరికీ తెలిసిన ఓ హాస్యవల్లరి గుర్తొస్తొంది.

'రుక్మిణీనాథశాస్త్రి' అన్నా 'కృష్ణశాస్త్రి' అన్నా ఒకటే(నట!).

అలాగే బాపు అన్నా, ముళ్ళపూడి వెంకటరమణ అన్నా 'బాపురమణ' అని మాత్రమే అనిపిస్తుంది కాని విడివిడిగా మరేమనడానికీ తోచదు ఎవరికీ!

ఈ అపురూప స్నేహజంట చేసిన సాహితీ విన్యాసాలు

కోకొల్లలు. అయినా తాము చేసింది గోరంతయినా లేదని వాళ్ళంటారని వాళ్ళను తెలిసిన వాళ్ళంటుంటారు. అది వాళ్ళ వినయానికి చిహ్నమయినా వాళ్ళు మాత్రమే చేయ గలిగింది మరొకటి మిగిలిపోయింది.

అది కార్టూన్ ఫిల్ముల నిర్మాణం. దీనికి ఏ కుబేరరావు లాంటి నిర్మాతో తారసపడి వీరిచే ఆ పని చేయించగలిగితే తెలుగు వారి ఖ్యాతి మరోసారి ప్రపంచ ప్రఖ్యాతమవుతుంది.

ప్రస్తుతం పిల్లలకు వీడియో పాఠాలు తయారిస్తున్న ఈ ద్వయం ముందు ముందు మరేం చేస్తారో అని ఎందరో అభిమానులు ఎదురు చూస్తున్నారు.

ఇంతటి అనంత మేధాసంపత్తి కలిగి, చేతిలోని కుంచెతో మాటలకు గీతల్లో ప్రాణప్రతిష్ఠ చేసే బాపుగారు 'మరో మొహెంజొదారో'కి వేసిన ముఖచిత్రం *అసమానం! అద్వితీయం! అపురూపం!*

ఆ చిత్రాన్ని చూసి ఒక ప్రముఖ నాటక ప్రయోక్త ఆ నాటకానికి సరికొత్త భాష్యం చెప్పారు – 1972లో!

*'అందులోని పాత్రలు ఆయా సెక్షన్ ఆఫ్ పీపుల్‌కి ప్రతినిధులనుకుంటూ వచ్చాం ఇన్నాళ్లూనూ! అయితే అందులోని దుష్ట పాత్రలు దేశంలోని అంతర్గత శత్రువులకీ, దేశాన్ని కబళించ జూసే పొరుగు దేశాలకీ ప్రతినిధులనీ, తులసి భారతమాతని తలపింపజేస్తుం'*దనీ అన్నారు.

రచయిత ఉద్దేశ్యం ఏమయినా ఆ ముఖచిత్రం మేధావుల్లో ఆలోచనలను రేపిందనడానికి ఇంతకన్నా తార్కాణం మరేముంటుంది?

ఇదిలా ఉంచితే, 'మరో మొహెంజొదారో' నాటకం ఓ ఆరేళ్ళపాటు కేవలం వ్రాతప్రతిలోనూ, నటుల నోళ్ళలోనూ జీవిస్తూ రంగస్థల ప్రేక్షకాభిమానులకే పరిమితమైపోయింది. అన్నేళ్ళపాటు ఈ అద్భుత నాటకం పుస్తక రూపంలో రాకపోవడం తెలుగువారి దురదృష్టం. అట్లాంటి సమయంలో *'సాహసంశాయరా డింభకా!'* అన్న పింగళివారి డైలాగు ప్రభావంతో కాబోలు, అప్పటికే పద్మవ్యూహంలా మన తెలుగు పుస్తక ప్రచురణ రంగాన్ని విచ్ఛిన్నం చేసిన అభినవ అభిమన్యుడు, 'నవోదయ' రామమోహనరావుగారు డేర్ డెవిల్‌గా 'మరో మొహెంజొదారో' నాటకానికి ధైర్యస్థైర్యాలతో 1970 మార్చిలో పుస్తక రూపాన్ని ప్రసాదించారు.

*ఫలితం అనూహ్యం!*

ఆ నాటకం అనేకానేక భారతీయ భాషల్లోకి అనువదింపబడి అఖిల భారత ఖ్యాతి పొందింది. అనేక అవార్డులు,




రివార్డులు పొందింది. భోపాల్, మైసూర్ విశ్వవిద్యాలయాల్లో పాఠ్యగ్రంథంగా తిష్ట వేసుక్కూచుంది.

పాతికేళ్ళనాడు నందిగారు దేశంలోని పరిస్థితులను ఏ దృష్టితో చూసి రాశారో, ఆ పరిస్థితుల్లో మార్పులేని తనమే నేటికీ ఈ నాటకాన్ని సజీవంగా నిలిపి, రజతోత్సవ సంవత్సరంలో కూడా అనన్యసామాన్యంగా విజయఢంకా మ్రోగిస్తోంది.

ఈ నాటకం కాపీలు కాగడా – మెర్క్యురీ లాంప్ పెట్టి వెదికినా దొరక్క నాటక సమాజాల వాళ్ళు నానా ఇబ్బందులూ పడుతూ, జెరాక్స్ కాపీలు తీయించుకుని పబ్బం గడుపుకుంటున్నారు.

'నవోదయ' రామ్మోనరావుగారు మళ్ళీ మరోసారి 'మరో మొహెంజొదారో'ని ప్రచురించి తెలుగు నాటక రంగానికి సేవ చెయ్యాలి!

మళ్ళీ మరోసారి బాపుగారు 'మరో మొహెంజొదారో'కి మరో కొత్త బొమ్మతో సరికొత్త భాష్యం చెప్పాలి! ✪

– *వై. రాంబాబు & శాయి*

*('మరో మొహెంజదారో' రజతోత్సవ (1990) సంచిక నుంచి)*

# భావి పౌరులు

భమిడిపాటి జగన్నాథరావు

“ప్రేమించాన్రోయ్...” అన్నాడు హఠాత్తుగా రామారావు.

“అలా కిటికీలో కూచుని ప్రేమించానంటాడు...జడుసుకున్నాడేమో చూడండ్రా” అని వెంకటేశ్వర్లు.

“పక్కింటి నారాయణయ్యరు కూతుర్ని కాదుగదా?” – సుబ్బారావు ప్రశ్న.

“అందమున కోతిన పిల్ల ఆ అరవ పిల్ల”

“ఎవడా కూసింది?” – అని పక్కింటి అయ్యరు కూతురి మీద మమత పెంచుకుంటున్న గోపాలం కరకు కంఠం ధ్వనించింది.

“ఇమ్మనుజేశ్వరాధముల... పద్యం పాడిన శ్రీనాధుడనుకుంటూ... నేను మాత్రం కాదు”

“ఇంతకీ రామారావు ప్రేమ సంగతేం చేశారు?”

“చేయడానికేముంది... వాడి ప్రేమగాథ వినే ఓపిక ఎవడి కుంది?”

“ప్రస్తుతం సిగరెట్టు... ఆ తర్వాత కాఫీ ఇస్తేనే వింటా...” అన్నాడు సుబ్బారావు.

రామారావు కిటికీలోంచి దూకి సుబ్బారావుకో సిగరెట్టు పడేసి, సాలోచనగా అందరికేసి చూసి, “నేనీసారి చాలా సిన్సియర్... ఇంతకీ ఎవరో తెలుసా?” అన్నాడు.

మిత్రబృందంలో కలగవల్సినంత కూతూహలం కలగకపోవడంతో తనే మళ్ళా మొదలెట్టాడు.

“ఎదురింటి మేష్టారు పిల్ల పెళ్ళి చెయ్యలేక ఎంత బాధపడ్తున్నాడో మీకేం తెలుసు? ఇంటి దగ్గర్నించి యం.వో.లు వస్తుంటే మీకేం పడతాయి ఇవి?”

“ఎదురింటి మేష్టారి కూతురు సీతారత్నమా?... పాపం!... నిజమే!... విచారించదగ్గ విషయమే!... ఇంతకీ నీకు ఆయన కూతురి మీద ప్రేమా... లేక ఆయన మీద జాలా?” అన్నాడు వెంకటేశ్వర్లు.

“రెండూనూ” అన్నాడు కాసేపాలోచించి రామారావు.

“ఆట్టే వెధవ్వేషాలెయ్యకు... తెలిస్తే మీ నాన్న తన్నగలడు” అని లేచాడు సుబ్బారావు.

ఎదురింటి మేష్టారు ఆ వీధిలో వాళ్ళందరికీ మేష్టారే!

ఆయనికి స్కూల్లో పని.

ఆయన కూతురు సీతారత్నం కొంచెం బొద్దుగా, కళ్ళంతా పులుముకున్న కాటికతో ముచ్చటగా ఉంటుంది.

మేష్టారి భార్య ఆ పిల్లకి ‘ఈడు వచ్చేస్తోం’దని ఆ పిల్ల పద కొండేళ్ళ నాడే మొదలెట్టి, ఆ కాస్తా ఐన తర్వాత ఈ మూడేళ్ళ బట్టీ కూడా మేష్టార్ని పిల్లదాని పెళ్ళి కాస్త ఐందనిపించేయమని పోరుతోంది.

మేష్టారికీ వుంది, చేసేయ్యాలని... లేందల్లా కట్నం పొయ్యడానికి డబ్బు.

అది దొరికే మార్గమూ, పిల్ల పెళ్లి చేసే వీలూ లేక ఆయన కూతుర్ని స్కూల్లో జేర్పించాడు – మరో మార్గం లేక.

సీతారత్నం ఎదురింటి డాబా మీదినించి కాలేజీ పిల్లలు తన్ని చూసి చేసే చేష్టల్ని చూసి కొద్దిగా నవ్వుకొనేది.

పరిస్థితులిలా ఉండగా రామారావు సీతారత్నానికి, ముద్దులు మూటగట్టే, ప్రేమ లేఖ రాశాడు.

ఆ అమ్మాయి కంగారుపడి... తండ్రి కిచ్చింది.

ఆయన ఓ సాయంత్రం రామారావుని దూరంగా తీసికెళ్ళి జేబులోంచి ఉత్తరం తీస్తూ, “మీలాంటి చదువుకునేవారే ఇలా చేస్తే మా బతుకేంగాను? అసలే పెళ్ళి చెయ్యలేక చస్తుంటే, ఇలాంటి అపవాదు పడితే పిల్లని చూసేవాడుంటాడా? మీరే చెప్పండి” అన్నాడు.

రామారావు పర్యవసానం ఇలా అవుతుందని తెలీక బిత్తరపోయాడు.

చివరికి, “నిజంగా పెళ్లి జేసుకుందామనేనండీ...” అన్నాడు.

“దానికి మాత్రం మార్గం లేదు నాయనా? మీ వాళ్లూ, తల్లీదండ్రీ చూసుకోవాలి. పెద్దల కోరికలు తీరాలి. ఉద్దేశం మంచిదైనా ఇలాంటి ఆవేశం పనికిరాదు బాబూ” అని మేష్టారు మెత్తగా చీవాట్లెట్టి వెళ్లిపోయారు.

సంస్కర్త కాబోయిన రామారావుకి అరికాలిమంట నెత్తికెక్కింది – ఆయన ప్రవర్తన చూసి. తన ఉద్దేశాన్ని అంత నీచంగా తీసేస్తాడా అని ఆవేశపడిపోయాడు.

సెలవల్లో ఇంటికెళ్ళి తల్లితో విషయం కదిపి సీతారత్నం సంగతి చెప్పాడు.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phone : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020